పెద్దకథ

# అనితరసాధ్యుడు

రంగనాయకమ్మ

బుచ్చిబాబు ఇంటికి రాగానే రెండు ప్లేట్లలో తిండిపెట్టి "నిర్మల వస్తానని ఉత్తరం రాసింది" అంది విమల బల్లమీద పెట్టిన పుస్తకం చేతిలోకి తీసుకుంటూ.

"నిర్మలెవరు ?" అన్నాడు బుచ్చిబాబు తిండి పారవశ్యంలో మునిగి.

"నిర్మల్ని ఎరగవా? విశాల చెల్లెలు."

"విశాలెవరు?"

చేతిలో పుస్తకం మొహానికి విసురుదామనుకుంది గాని పుస్తకం చాలా మంచిదని కోపం ఆపుకుంది.

"అసలు మా వాళ్ళందరి పేర్లూ, బంధుత్వాలూ పెళ్ళికి ముందే కంఠతా పట్టించవల్సింది నీతో."

"ఇప్పుడేం పోయింది? ఇప్పుడు చెప్పరాదూ?"

"అయితే కంఠతాపట్టు.
నిర్మల విశాల చెల్లెలు.
విశాల నిర్మల అక్క.
నిర్మల విశాల చెల్లెలు.
విశాల నిర్మల అక్క.... వచ్చిందా?"

"ఆఁ, వచ్చింది."

"ఏదీ అప్పచెప్పు."

"నిర్మల నిర్మల అక్క.
విశాల విశాల చెల్లెలు.
నిర్మల నిర్మల ...."

పుస్తకం గిరాటుపెట్టి లేచిపోయింది విమల

నిర్మల గురించి మాట్లాడాలని విమల వుత్సాహంగా ప్రారంభిస్తే బుచ్చిబాబు సరిగ్గా పాఠం అప్పజెప్పక అల్లా చేశాడు.

విమల పినతల్లి పిలలూ, పెత్తల్లి పిలలూ స్కూళ్ళకీ, కాలేజీలకీ ఏమాత్రం సెలవులొచ్చినా విమల ఇంటికి పరిగెత్తుకొస్తారు. విమల తరుఫు బంధువులంటే, ముఖ్యంగా విమల తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ అంటే బుచ్చిబాబు వాళ్ళతో చాలా స్నేహంగా, ప్రేమగా వుంటాడు. విమల ఇంట్లో వున్నన్నిరోజులూ వాళ్ళకి ఎంతో సరదాగా ఆటవిడుపులాగా గడుస్తుంది.

నిర్మల వొస్తుందంటే విమలకి చాలా సంతోషం వేసింది.

అనుకున్న రోజున, అనుకొన్న వేళకి నిర్మల వచ్చింది. బుచ్చిబాబే స్టేషన్‌కి వెళ్ళి తీసుకొచ్చాడు.


నిర్మల బియ్యే చదువుతోంది. పదిహేడేళ్ళుంటాయి. సన్నగా, తెల్లగా వుంటుంది విమలకన్నా కొంచెం ఎత్తు. చక్కని చురుకైన కళ్ళు. అన్నీ విమల పోలికలే. విమలలాగే తెగ మాట్లాడుతుంది విమలకీ, తనకీ పదేళ్ళు తేడా వున్నా విమల్ని 'అక్కా' అనదు. పేరుతోనే పిలుస్తుంది.

బంధుమిత్రాదుల క్షేమసమాచారాలన్నీ కనుక్కున్నాక, విమల నిర్మలకి కాఫీ తాగనంటే పాలు ఇచ్చి– "ఇక నీ సంగతి చెప్పు! నీకేదో సంబంధం వచ్చిందటగా! చేసుకుంటున్నావా?" అని పరామర్శించింది.

"ఎంత ముసలిప్రశ్న వేశావే!" అని



ప్రియ కార్టూన్




నిర్మల మొహం చిట్లించింది.

"పోనీ పడుచు జవాబు చెప్పరాదూ?"

"పెళ్ళా? నేనా? చేసుకుంటానా?" అని నిర్మల మాట మాటనీ తల్చుకుని ఆశ్చర్యాలు వెలిబుచ్చింది.

"ఏం- చేసుకోవా?"

"నేనా? పెళ్ళా?"

"ఆ! నువ్వే! పెళ్ళే! చేసుకుంటావా? లేదా?"

"చే.... సు.... కో.... ను."

"ఎప్పుడూ చేసుకోవా?"

"ఎప్పుడూ చేసుకోను.... ఎప్పుడైనా అనివార్యమైన పరిస్థితులొచ్చిపడితే చేసుకుంటే చేసుకుంటానేమో!"

"అంటే? నెల తప్పినప్పుడా?"

"ఛీ ఛీ! ఛీ ఛీ! ఎంత బండమనిషివే విమలా నువ్వు! అబ్బ! ఎంతమాటనేశావే! తల తిరిగిపోయే మాటనేశావే! అబ్బా!" అని నిర్మల తలకాయ రకరకాలుగా ఝాడించేసింది.

"మరి అనివార్య పరిస్థితులంటే ఏవిటో అంతకన్నా నాకేం తోచలేదు."

"తోచకపోతే నన్నడగాలి. అంతేగానీ నీకిష్టమొచ్చిన అర్థాలు తీస్తావా?"

"సరేలే. ఇప్పుడు చెప్పు"

"ఆ జ్ఞానం ముందే వుండాలి."

"తప్పైందిలే. ఇంక చెప్పు."

"అనివార్య పరిస్తితులంటే.... నేను పెళ్ళిచేసుకోనని ఒక వెయ్యి సంవత్సరాలు వుండిపోతాననుకో. అప్పుడు ఎవడైనా నాకు నచ్చిన వాడు కనపడి నా మనసు హరిస్తాడనుకో. అది అనివార్య పరిస్తితా, కాదా?"

"పిచ్చిమొద్దా! అలాంటిదాన్ని అనివార్య పరిస్తితి అనరే. సర్వప్రయత్నాలు చేసి నివారించడానికి వీలుగాకపోతేనే అనివార్య పరిస్తితంటారు."

"నాకు తెలుసేవ్! పెళ్ళిచేసుకోకూడదని వెయ్యేళ్ళపాటు నేనుకూడా సర్వప్రయత్నాలూ చేస్తానుగా? అయినప్పటికీ ఆ ప్రేమ వాహినిని అరికట్టలేక దాంట్లో పడి వుక్కిరిబిక్కిరైపోయినప్పుడే కదా

మీరెంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి
శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి నవలలు...




సీతాపతి (డిసెంబర్ 14 న విడుదల) రూ.12.50
ప్రేమసింహాసనం (జనవరి 16 న విడుదల) 15.00




మీ దగ్గరలో వున్న బుక్ షాపులో అడగండి! లేదా.
ఒక పుస్తకం కావలసినా, రెండు పుస్తకాలు కావలసినా 1 రూపాయి తగ్గించి M.O. చేయండి. ఆరూపాయికి V.P.లో పంపగలం

నవసాహితి బుక్ హౌస్ ఏలూరు రోడ్ విజయవాడ-520 002

పెళ్ళికి వొప్పుకునేది? అది అనివార్య పరిస్థితా, కాదా?"

"ఓహో! అదా సంగతి? అలాంటి పరిసితి వెయ్యేళ్ళదాకా రాదా? నీ మనస్సు హరించేవాడు వెయ్యేళ్ళదాకా బైటికి రాడా?"

"రాకపోతే రాకపోవచ్చు. వొస్తే వారం రోజుల్లోనే రావొచ్చు. రెండ్రోజుల్లోనే రావొచ్చు. చెప్పలేం."

"రెండ్రోజుల్లోనా?" అని విమల కళ్ళింతింత చేసింది.

"అబ్బ! ఏదంటే అదే పట్టుకుంటావే నువ్వు! రొండ్రోజులంటే రొండ్రోజులేనా ఏమిటి?"

"వెయ్యంటే వెయ్యికాదు. రొండ్రోజులంటే రొండ్రోజులు కాదు. బాగుంది నీ వాగుడు."

"అసలు మంచివాళ్ళు కనపట్టంలేదే విమలా! మా కాలేజీ అబ్బాయిల్తో రెండు మాటలు మాట్లాడాలంటేనే వొళ్ళు మండుతుంది, ఇక పెళ్ళేం చేసుకుంటాం?"

"చేసుకుంటాం అనకు. నా పెళ్ళి అయిందిలే. నీ సంగతి మాట్లాడు."

"నా సగంతేలే. చేసుకుంటాం అన్నంత మాత్రాన నీ పాతివ్రత్యం కల్తీ అయిందిగావున్ను. జన్మంతా చూసినా మంచివాడు దొరుకుతాడా అని బెంగపటుకుందే విమలా నాకు. వేసంకాలం శలవుల్లో విశాలా వాళ్ళింటికి వెళ్ళానుకదా? శ్యామలరావుని చూసే నా శంక నూరు రెట్లభివృద్ధి చెందింది."

"అన్నట్టు విశాల ఎలా వుంది? దాని సంగతులేం తెలీడంలేదు."

"అలాగే వుంది. ఒకటే పాతివ్రత్యం. కల్తీలేని పాతివ్రత్యం."

"సరే ఇక చెప్పకు. ఏడవనియ్యి."

"నిన్న నేను రైల్లో వొస్తోంటే ఒకాయన పెళ్ళానికి ఎన్ని పదార్థాలు కొనిపెట్టాడే! ప్రతి స్టేషన్‌లోనూ ఆయన కొనడం, ఆవిడ తినడం. పాలకోవాలూ, జీడిపప్పులూ, బఠాణీలూ, అరటిపళ్ళు, జాంకాయలూ- అబ్బ! ఎన్ని కొన్నాడో! అల్లాంటి వాడు కావాలె విమలా నాకు"

"రైలు ప్రేమల్ని నమ్మకూడదే పిచ్చి మొద్దూ. రైళ్ళలోనూ, సినిమాలోనూ అలాగే కొంటారు. ఇంటిదగ్గర కూడు పెడతాడో లేదో! వాడు గాకపోతే వాడి తల్లి."

"అంతే అంటావా?"

"అంతే అనసుగానీ, ఆ కేసు వదిలెయ్యి. ఆ తిళ్ళన్నీ నువ్వు తినలేవు. గేదెకి మేత పడేసినట్టు పెళ్ళానికి తిండి పడేస్తే సరిపోతుందనుకుంటున్నావేమిటి? 'నీకేం లోటు చేశాను? నీకేం తక్కువ చేశాను?' అంటూ వుంటాడు ఇంత తిండి పారేసి."

"అబ్బ! ఎలాగే విమలా వీళ్ళతో? నాకు తెలిసిన భర్తలందరి చిత్రపటాలూ, జీవిత చరిత్రలూ చూశానే. ఎవ్వరిమీదా గౌరవం కలగలేదు. ఒకే ఒక్క మానవుడు నాకు మనసారా నచ్చాడే విమలా!"

"ఎవడువాడు? ఎచటివాడు?"

"ఇచటివాడేనే....! బావేనే!"




తిరిగి వాడుకొనుటకు వీలైన, ఆకర్షణీయమైన కంటైనరు.

"ఎవరూ? బుచ్చిబాబా?"

"అవునే విమలా! నాకు బావలాంటి వాడే కావాలే!"

"లాంటి' వాడెందుకూ? బావనే చేసుకో అయితే."

"చేసుకోనా? చేసుకోనా? నిజంగా చేసుకోనా? మరి నువ్వు?"

"నా సంగతి నీకెందుకు? నేను చూసుకుంటాలే. నా గురించి నువ్వాలోచించక్కర్లేదు. నీకంత నచ్చితే బుచ్చిబాబునే పెళ్ళి చేసుకో. కానీ నాకు బాగా తెలిసిన వ్యవహారం కాబట్టి ముందు జాగ్రత్త కోసం చెపుతున్నాను. బుచ్చిబాబు విమలా ప్రియుడు! అనితరసాధ్యుడు! తెలుసా?"

"అనితరసాధ్యుడంటే?"

"ఇతరులకు సాధ్యపడనివాడు! విమలకు మాత్రమే సాధ్యుడు! విమలకు మాత్రమే వశ్యుడు."

నిర్మల నాటకాల్లోలాగ "అహ్హహ్హహ" అని పెద్ద కంఠంతో నవ్వింది.

"చంపేస్తాను, నవ్వు ఆపకపోతే"— అని విమల మీదిమీది కొచ్చింది.

నిర్మల టక్కున నవ్వు కట్టేసి- "ప్రతీ భర్తని గురించీ ప్రతీ భార్యా అలాగే అనుకుంటుందని నేనో నవల్లో చదివాను. ఇహిహిహి" అని మళ్ళీ నవ్వింది.

"అయితే బుచ్చిబాబు అనితరసాధ్యుడు కాడంటావా?"

"సింగినాదంలే. నేను ప్రేమించానంటే చూడు. విమలా గిమలా ఎగిరిపోవాలి. విమల జపం మానేసి నిర్మల జపం మొదలు పెట్టాలి.... అసలు నీ నాథుడికి ఏమేం కూరలు ఇష్టమో చెప్పు."

"కూరల సంగతెందుకు?"

"మొగాళ్ళకి కడుపులోంచి హృదయంలోకి దారి వుంటుందంటారు."

"కడుపులోంచీ. వీపులోంచీ దారులెందుకే? ఎంచక్కా హృదయంలో దారే పట్టుకోరాదూ?"

"నీకెందుకు అదంతా? నాకు తెలుసులే. బావకి ఏం కూరలిష్టమో చెప్పు నువ్వు."

"చింతచిగురు పప్పు...."

"ఏడిసినట్లుంది. చింతచిగురెక్కడ తీసుకురాను?"

"దోసకాయపచ్చడీ."

"బతికించావు. దోసకాయలున్నాయా ఇంట్లో?"

"ఏవిటి ఈ హూటనించే ప్రారంభిస్తావా?"

"మరి ఆలస్యం ఎందుకు? నేను వారం రోజులో వెళ్ళిపోవాలి"

"వారం రోజుల్లోనే బుచ్చిబాబు ప్రేమ సాధించేసి వొప్పందం కుదిర్చేసుకుంటా వన్నమాట!"

"ఆఁ దొరికావు! దొరికావు! ఇంకా ఎక్కువ రోజులైతే ఆ పని చెయ్యగలననే కదూ? అంతేనా? అంతేనా?"

"ఏడిశావ్లే ఏదో మాటవరసకి అంటే...."

"మాట వరసలూ. గీట వరసలూ నాకు పనికిరావు. అంతేనా, కాదా చెప్పేయ్."

"తప్పేనే! తొందర్లో అనేశాను. వారం రోజుల్లో కాదుగదా. వెయ్యి సంవత్సరాల్లో కూడా నువ్వా పని చెయ్యలేవు. నువ్వూ, బుచ్చిబాబూ వేరేవేరే జన్మలెత్తిం తర్వాత అలా జరుగుతుందేమో. అప్పుడు నేను చెప్పలేను"

"అన్ని సంవత్సరాలు అక్కర్లేదుగానీ, వారం రోజులు టైమియ్యి. అసలు వారం రోజులెందుకు? నాలుగురోజులు చాలు... మూడు రోజులే చాలని నా అభిప్రాయం అనుకో. ఎందుకైనా మంచిదని నాలుగు రోజులంటున్నాను. విమలాప్రియుడు నిర్మలాప్రియుడై పోతాడు. అనితరసాధ్యుడు గినితరసాధ్యుడై పోతాడు. అప్పుడు నీకు మరి నామీద కోపం రాకూడదమ్మా!"

---

## ఔను నిజం!

బ్రిటన్లో యెక్కువమంది పాపాయిలు వివాహమయిన ఆరవ మాసంలోనే పుడుతున్నారట (మిగతా నెలలల్లోకంటె).

---

"అలాగేలే. అలా జరిగితే నువ్వు నాకెంత మేలుచేసిన దానివవుతావో! ఆ సహాయం చేసిపెట్టు"

"ఓఁ తప్పకుండా సహాయంచేసిపెడతానే విమలా! మొగవాళ్ళని నమ్మకూడదని నేను మొన్నే ఒక నవల్లో చదివాను. ఈ మొగవాళ్ళు...."

"నోరు ముయ్యి. ఉపన్యాసం కట్టిపెట్టి నీ ప్రయత్నాలు ప్రారంభించు."

"అదుగో, అప్పుడే కోపంవొస్తోంది నీకు".

"ఏడిశావ్లే... ఇంక ఆ సంగతి వొదిలెయ్యి అసలు నీ కోసం బుచ్చిబాబు రెండు సంబంధాలు చూసి వుంచాడు."

"రెండెందుకే?" అని తెల్లబోయింది నిర్మల.

"రెండేవిటి?" అంటూ వొచ్చాడు బుచ్చిబాబు. వొచ్చి వంటింటి గడపమీద కూర్చున్నాడు

"నిర్మలకోసం నువ్వు రెండు సంబంధాలు చూడలేదూ?" అని విమల నవ్వు కళ్ళతో సైగచేసింది.

"అవును నిర్మలా! ఒక్కణ్ణే పెళ్ళి చేసుకుంటె వాడు మంచివాడైనా, చెడ్డవాడైనా వాడిదగ్గరే పడివుండాలికదా? రెండు సంబంధాలు చేసుకున్నావనుకో. ఒకళ్ళ ఇంట్లో కొన్నాళ్ళుండి పుట్టింటికి వెళ్తానని చెప్పి ఇంకోళ్ళ ఇంటికి వెళ్ళాలి. అక్కడా అలాగే చెప్పి మళ్ళీ వీళ్ళ ఇంటికి రావాలి. ఎవళ్ళు మంచివాళ్ళయితే వాళ్ళింట్లో వుండిపోవాలి. ఏమంటావ్? అందుకే రెండు సంబంధాలు చూశాను." అని నవ్వాడు.

"నాకా సంబంధాలేవీ వొద్దు బావా! నా మనసంతా—" అని ఆగి నవ్వింది నిర్మల.

"ఆ, బుచ్చి బాబూ! నిర్మల నిన్ను గాఢంగా ప్రేమిస్తోందట! నిన్నే పెళ్ళి చేసుకుంటుందట! మరి నీ ఇష్టం." అని చెప్పి విమల తన బాధ్యత నిర్వహించింది.

"అవును బావా! విమల చెప్పింది నిజమే. నా ప్రేమని ఏం చేస్తావో!" అని నిర్మల బేలచూపులు చూసింది.

"పిచ్చిమాటలు?" అని బుచ్చిబాబు మృదువుగా నవ్వాడు.

"పిచ్చిమాటలేవిటి? అలా ఎగరగొట్టేస్తే నేనొప్పుకోను. ఏం, విమలతప్ప ఎవ్వరూ నిన్ను ప్రేమించకూడదా? నీమీద ప్రేమకలిగితే ఏం చెయ్యాలి? మనసు చంపేసుకోవాలా? ఈ చాదస్తాలు నాదగ్గిర నడవ్వు.

"విమల నాకోసం ఎన్ని త్యాగాలు చేసిందో నీకేం తెలుసు? ఒకసారి వాళ్ళమ్మ కారప్పూస వొండి ఇస్తానంటేకూడా వినకుండా అర్జంటుగా నన్ను చూడాలని బుద్ధిపుటి నాకోసం వొచ్చేసింది. అలాంటి త్యాగమయిని వొదిలిపెట్టమంటావా?"

"అబ్బే! వొదలడం ఎందుకూ? ఇద్దరం వుంటాం."

"ఇద్దరూ వుంటారా? నన్నుకూడా వుండనిస్తారా?"

"ఎందుకుండనివ్వం? ఏం విమలా? వుండనిస్తాంకదూ?"

"నా సంగతి ఎత్తొద్దన్నానా? నేనేం చేస్తానో నీకనవసరం. నీ సంగతి చెప్పుకో."

"అదుగో, నువ్వు బావని బెదరగొడుతున్నావు— నేనొప్పుకోను."

"బెదరగొడితే బెదిరిపోయేవాడైతే అదేం ప్రేమే?"

"అయితే సరే. నా స్వతంత్ర శక్తితో ప్రేమ వ్యవహారం సాగిస్తాను."


"ఏం పిచ్చి మాటలు నిర్మలా! మీ వూరు కబురేవన్నా చెప్పు. ఎలా సాగుతోంది నీ చదువు?"

"అడగాలా? దానిమొహంచూస్తే కనపడ్డంలా?"

"శెలవుల్లో కూడా పాడు చదువు గోలెందుకు బావా? వొదిలెయ్యి. మన ప్రేమ సంగతి మాట్లాడు."

నిర్మల కవ్వింపులకు ప్రోత్సాహం ఇవ్వకుండా బుచ్చిబాబు కాస్సేపు చిరునవ్వులతో కూర్చుని లేచి వెళ్ళిపోయాడు.

[ఇంకా వుంది]



davp 80/38